
కథ

**ఆంధ్రప్రభ వంగూరి ఫౌండేషన్**
**అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల కథల**
**పోటీలో 5000 రూపాయలు**
**బహుమతి పొందిన కథ**

**9**

# వెన్నెలలోని వికాసమే...

- కె.బి. లక్ష్మి



ఈ వెలుగునీదేనురా!

ఊపిరి ఉండేదాకా! ఈ జనమ కడదాకా...ఎన్నియల్లో, ఎన్నియల్లో!...ఎవరింట్లో! సంగీతంపెట్టి పాటకు ప్రాణం పోస్తోంది. నిశ్శబ్దంలో తేలుతూ పాటను మోసుకొస్తోంది గాలి, సాయంత్రం ఏడయింది. రావి ఆకుల మీద పున్నమి వెన్నెల వెండి రజను జల్లినట్లు తళుకు లొలుకుతుంది.

ఎన్నో ఏళ్లు ఈ చెట్టుకింద స్వేచ్ఛగా వున్న పోచమ్మ తల్లి చుట్టూ ఈ మధ్య భద్రత కోసం చిన్న మందిరం కట్టి కటకటాల తలుపులు పెట్టి తాళం వేశారు. కలనేత జరీచీర కట్టుకుని, వెండి నగలు పెట్టుకుని, మెడలో పూలదండలతో, ఇంతంత కళ్లతో చల్లగా చూస్తోంది. ఇంక కొండెక్కని దీప కాంతిలో చిరు దరహాసంతో ఏం కావాలని అడుగుతున్నట్లుంది.

తల్లిచెట్టు ఎదుటే మా ఇల్లు. ఇంటి వసారాలోని చిన్న అరుగుమీద కూర్చుంటే తల్లి ఒళ్లో కూర్చున్నట్లే, చల్లని తల్లి, నాకు అమ్మా, స్నేహితురాలు అన్నీ తనే. రోజూ పడుకోబోయే ముందు పలకరించి, మౌనంగా ఊసులు చెప్పుకోవడం యాభై ఏళ్ల అలవాటు.

'అరె! సిన్నమ్మా...మల్లెమొగ్గా! అబ్బోసిగ్గా...! ఎన్నియల్లో...ఎన్నియల్లో చందమామ... శంకరం అస్తమానూ ఈ పాట పాడుతుండేవాడు. ఓ పెళ్లి రోజు చూసిన, భక్త కన్నప్పలో పాట రేడియో పుణ్యమో! ఎవరి అభిరుచో! ఇంకా కాస్త పాత పాటలు వినిపిస్తున్నాయి. సంగీతానికి రాగంలా, సాహిత్యానికి భావంలా శంకరం సహజీవన స్మృతులే తోడు, నీడ.

000

పెళ్లి కొడుకు రామశంకరానికి ఊళ్లో ఉమ్మడిలో వున్న పొలం కంటే అతను చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగమే నాన్నకు నచ్చింది. అతని ఇద్దరు చెల్లెళ్లూ పెళ్లళ్లయి అత్తారింటికి వెళ్లిపోవడం, అన్నా వదినలు ఊళ్లో వ్యవసాయం చూసుకుంటూ వుండడం, తమ్ముడు పక్కవూళ్లో చదువుకోవడం మరీ మరీ నచ్చాయి. పిల్లా పిల్లాడు హాయిగా నగరంలో ఏ పోరూ పొక్కూ లేకుండా సుఖంగా ఉంటారు. నలుగురున్న కుటుంబం అని సంతోషపడింది అమ్మ. అమ్మ కోరిక రూపం మారింది.

చదువు, ఉద్యోగం అంటూ మొదట్నించీ నగరంలో వున్న శంకరం మీద ఇంట్లో వాళ్లెవరికీ ప్రత్యేక ఆపేక్షలు లేవు. ఊరెళ్తే మా అంతటి వాళ్లు లేరంటారు. అభిమానిస్తారు. ఆప్యాయత కురిపిస్తారు. ఆ తర్వాత ఎక్కడి వారక్కడే. బొత్తిగా రాకపోకలు తక్కువ. సాయం చేసే వాళ్లులేక మూడు పురుళ్లూ పుట్టింట్లోనే. తొలిచూలు ఆడపిల్లయితే

బాగుండేదనుకుంటే మొదటి ఇద్దరూ మగపిల్లలే. వంశోద్ధారకులని అత్తింటి వారు మురిసిపోయేవారు. ఆడమగా తేడా లేకుండా ముగ్గుర్నీ సమంగా పెంచుకు న్నాం. పిల్లలు స్కూళ్లకి వెళ్తున్నారు.

000

ఓ రోజు ఆఫీసుకి వెళ్తూ నా చేతిలో మడిచిన కాయితం పెట్టి, గుప్పెడు మూసి, వెళ్లొస్తానని నా బుగ్గలు నిమిరి, భుజం చుట్టూ చెయ్యేసి దగ్గరికి పొదువుకుని, రోజూ లాగే ముద్దిచ్చి గుమ్మందాటారు శంకరం. సందు మలుపు తిరిగే దాకా చూసి, లోపలికొచ్చి కాగితం మడతలు విప్పాను.

'సీతా, ఒక అత్యంత్య ప్రధాన ఘట్టానికి శ్రీకారం చుట్టబోతున్నాను. చాలా కాలంగా అనుకుంటున్నదే. ఇప్పటికి ఒక కొలిక్కి వచ్చింది. అందుకు నీ సాయం కూడా అవసరపడవచ్చు. సమయం వచ్చినప్పుడు అడుగుతాను. అవసరాన్ని బట్టి కుదువపెట్టడం, అనివార్యమైతే అమ్మడం. నీకు సమ్మతమా? అందుకు నీవు సిద్ధమా? కాకపోయినా పరవాలేదు. ఆలోచించు, నీ ముందు ఎన్నయినా మాట్లాడగలను. నువ్వు నా సర్వస్వం. కానీ అవసరపడేది నీ సొమ్ములు...నోరుపెగలదు. అందుకే ఇలా! అర్థం చేసుకున్నావు కదూ!... ప్రేమతో శంకరం'

సాయంత్రం కాఫీ ఫలహారాలతో పాటు చేతిరుమాలు మూటను కూడా టీ పాయ్ మీద పెట్టాను.

పిల్లలేరీ? అడిగాడు శంకరం.

పక్కింట్లో వున్నారు. వాళ్ల పాప పుట్టిన రోజు. ఏదో పిల్లల సందడి

సీతా, నేను రేపు ఆఫీసుకి శలవుపెట్టాను. పిల్లలు స్కూలుకి వెళ్లగానే ఇద్దరం బైటికి వెళ్దాం. మధ్యాహ్నం భోజనం సికింద్రాబాద్ తాజ్‌లో. శంకారనికి సినిమాలు,హోటళ్లు, షికార్లు సరదా, ఎందుకన్నట్లు సైగ చేశాను. జవాబుగా నవ్వుతూ రుమాలు మూట చేతిలోకి తీసుకుని అపురూపంగా చూసి, ముడివిప్పి, నా చేయందుకుని బంగారు గాజులు తీసి తొడిగారు. చంద్రహారం మెడలో వేసి, మెడవంపులో గడ్డం పెట్టి ఆనించి అనురాగాన్ని మూటకట్టినట్లే, నీ అభిమతాన్ని కూడా మూటగట్టి చెప్పాలా? నువ్వునా వెన్నెలవి అన్నాడు కళ్లల్లోకి చూస్తూ. ఇద్దరం నవ్వుకున్నాం. అంతకు మించి అతడేమీ చెప్పలేదు. నేనేమీ అడగలేదు.

000

మర్నాడు సిటీ సెంటర్లో రద్దీగా వున్న బజారు వీధిలోపలికి వున్న చిన్న ఇల్లు చూపించాడు. పాతకాలం కట్టడం. కానీ పాత బడలేదు. చిన్నదిగా వున్నా సౌకర్యంగా వుంది. ఇంట్లో వాళ్లు ఖాళీచేసి ఎంతో కాలమైనట్లులేదు. శుభ్రంగా వుంది. వ్యాపారస్థులు, ముఖ్యంగా ఉత్తరాది వారుండేబస్తీ.



నచ్చిందా?

డబ్బులు?

నీకు నచ్చిందా? అనునయం

ఊ ఇంటి వరండాలో అటుఇటు చిన్న అరుగులు వేసుకుంటే కూర్చోడానికి ఎదురుగా వేప. రావిచెట్ల కింద వెలిసిన అమ్మవారిని చూసుకోడానికి బాగుంటుంది.

అపుడే ఇల్లు మనదైపోయినట్లు శుభం. అంటూ నవ్వారు.

హోటల్లో భోంచేస్తూ చెప్పారు. అమ్మా నాన్నా పెద్దవాళ్లయ్యారు. ఉన్న కాస్త పొలం వాటాలు పంచేస్తానంటున్నారు నాన్న. నా వాటా అయినకాడికి అమ్మేయాలనుకుంటున్నాను. అన్నయ్య, తమ్ముడు, బైటవాళ్లు ఎవరికైనా సరే మార్కెట్ ధరకి ఇచ్చేద్దామనుకుంటు న్నాను.

చిన్న ఇంటికోసం పొలం అమ్ముతారా?

చూడు, సిటీలో ఇల్లు, కిరాయి ఇళ్లల్లో ఎన్నాళ్లు? వాళ్లు పొమ్మంటే ఇంకో ఇల్లు. అలా కాలి బంతేగా! నా ప్రాణస్నేహితుడు సుందరం తెలుసుగా, వాళ్ల మేనమామ సోమయ్యగారు ఇల్లు అమ్మేసి పల్లెలో స్థిర పడ్డాట్ట. పెద్ద ఇల్లు, వాకిలి, పొలం అన్నీ వున్నవారు. సుందరం చెప్పాడు. సుందరానికీ తక్కువేం లేదు. నగరంలోనే బోల్డు ఆస్తులున్నాయి. అందుకే నన్ను తీసుకోమన్నారు. అందరూ పట్నాలకి, నగరాలకి వలస రావడం ఎక్కువవుతుంటే ఈ పెద్దాయన గ్రామానికి పోవాలనుకోవడం మన అదృష్టమనిపిస్తోంది. ఆయన డబ్బు మనిషి కాదు. ధర అందుబాట్లోనే వుంది. కాకపోతే అది మనకి పెద్ద మొత్తం. ఒకేసారి ఇవ్వడానికి కష్టం. ఆ మాటే చెప్పాను.

ఏం చెప్పారేంటి? అన్నట్లు చూశాను.

ఆయన బాగా చదువు కున్నవాడు. గొప్ప తాత్వికత వున్న స్కాలర్. ఇంట్లో ఎపుడూ శాంతి వుండేలా చూసుకో. కలహాలు జరిగే ఇంట్లో ఏదో ఒక ఆపద, నష్టం సంభవించే అవకాశం వుంది. సాధారణమైన, సరళమైన జీవితం గడుపుతూ ఉన్నతంగా ఆలోచించు వంటి మాటలు మా మాటల మధ్య పాయసంలో జీడిపప్పుల్లా చెప్పాడు.

" అలాగా? శాంతి ఎవరు?"

"ఏయ్, నిన్నూ..."

సర్లెండి, ఎప్పుడూ సజ్జన సాంగత్యంలో ఉండాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకో. అదే మానవత. ఇతరుల సొమ్ము ఆశించకు. ఎవరి భోజనం వారే సంపాదించుకుని తినాలి...సొమ్ములంటే నా నగలని, భోజనం అంటే హోటల్లో తినవద్దనీ కాదు. అలా అని మా నానమ్మ, తాతయ్యకూడా బోల్డు చెప్పేవారు ఆట పట్టించుచాను.

శంకరం నవ్వుతూ నానెత్తిమీద ఓ టిచ్చాడు మురిపెంగా. హోటల్లో ఎవరైనా చూశారేమోనని సిగ్గేసింది.

000

పిల్లలు వృద్ధిలోకి వచ్చారు. అందరికీ పెళ్లిళ్లయ్యాయి. అమ్మాయికి మంచి సంబంధం వచ్చింది. అందరికీ ఉద్యోగాలు, నేను, శంకరం బస్తీ వాళ్లకి ఆత్మీయ బంధువులుగా పేరుపెడ్డాం. బస్తీ మొత్తం ఒక కుటుంబంగా వుంటామంటే అతిశయోక్తికాదు. శంకరం భర్తగా, తండ్రిగా, తాతగా తన పాత్రలకి జీవం పోసి హఠాత్తుగా జీవన రంగస్థలం నుండి నిష్క్రమించాడు.

ఎవరి భోజనం వారే సంపాదించుకుని తినాలి...సొమ్ములంటే నా నగలని, భోజనం అంటే హోటల్లో తినవద్దనీ కాదు. అలా అని మా నానమ్మ, తాతయ్యకూడా బోల్డు చెప్పేవారు ఆట పట్టించుచాను. శంకరం నవ్వుతూ నానెత్తిమీద ఓ టిచ్చాడు మురిపెంగా. హోటల్లో ఎవరైనా చూశారేమోనని సిగ్గేసింది. పిల్లలు వృద్ధిలోకి వచ్చారు. అందరికీ పెళ్లిళ్లయ్యాయి. అమ్మాయికి మంచి సంబంధం వచ్చింది. అందరికీ ఉద్యోగాలు, నేను, శంకరం బస్తీ వాళ్లకి ఆత్మీయ బంధువులుగా పేరుపెడ్డాం. బస్తీ మొత్తం ఒక కుటుంబంగా వుంటామంటే అతిశయోక్తికాదు. శంకరం భర్తగా, తండ్రిగా, తాతగా తన పాత్రలకి జీవం పోసి హఠాత్తుగా జీవన రంగస్థలం నుండి నిష్క్రమించాడు.

ఈపుత్రోత్సాహంతో ఈ ఇల్లు పెద్దవాడికి, కొత్తగా తీసుకున్న ఇంటి స్థలం రెండో వాడికి అన్నట్టు విల్లురాశాడు శంకరం. పెద్దవాడు విడిగా పెద్దప్లాట్ కొనుక్కున్నాడు, చిన్నవాడు ఇంటిస్థలంలో రెండంతస్తులు వేశారు. వాళ్లవాళ్ల సొంత ఇళ్లల్లోనే వుంటున్నారు. ఇప్పుడు ఈ ఇంటిని ఎక్కువకి అద్దెకివ్వాలని, మంచి బేరం వస్తే కొన్నాళ్లయ్యాక అమ్మేయాలని నా ముందే మాట్లాడుకున్నారు. నన్ను వాళ్ల దగ్గరికి వచ్చెయ్యమన్నారు.

డబ్బు, ఆదాయం కాదు. ఇంటిచుట్టూ అల్లుకున్న బంధాలు, అనుబంధాలు. ఎన్నెన్ని స్నేహాలు! ప్రియమైన పలకరింపులు, అచ్చమైన ఆత్మీయతలు. పక్షినా? చెట్టుకొట్టేస్తే ఎగిరెళ్లి ఎక్కడో వాలడానికి! ఈ ప్రాంతం, ఈ ఇల్లు వదిలేస్తే ప్రాణవాయువు అందుతుందా? మనసంతా చేదుగా అయింది. నగరం నాగరికతనేర్పితే, శంకరం నన్ను తీర్చిదిద్దాడు. నావ్యక్తిగతం నాకుంది. అతని పెన్షనుంది. ఉత్తరాది, దక్షిణాది వారి కుటుంబ స్నేహాలు, బాబీ, దీదీ, పిన్ని, అత్త, నానీ రకరకాల పిలుపులకి అలవాటు పడి పోయాను. పండుగలప్పుడు హడావుడి మామూలురోజుల్లో చేతిపనులు, అల్లికలు నిరంతరం కావనిసి నంత కాలక్షేపం.

ఈ మమతల తీగల్ని, ఇన్ని దశాబ్దాల ఈ జ్ఞాపకాన్ని ఇక్కడే ఇలాగే వదిలేసి వెళ్లిపోవాలా? మాట వరసకిది సొంత ఇల్లయినా ఇకపై ఎప్పటికీ అద్దె ఇల్లే. కొడుకులిద్దరూ వాళ్లవాళ్ల సొంత ఇళ్లు వదిలారు. అమ్మేస్తే అంతే సంగతులు.

"ఇద్దరు ముగ్గురికి మాటిచ్చాను. కాస్త ప్యాచ్ వర్క్ చేసి, ఎక్కువకిరాయి ఇస్తానన్న వాళ్లకి ఇచ్చేస్తానమ్మా. నాతో వచ్చెయ్' అన్నాడు పెద్దవాడు.

'ఇండిపెండెంట్ ఇల్లు, మొక్కలు అవీ, మీ పూజకి కావల్సినన్ని పూలు, వచ్చెయ్యండి అత్తయ్యా' అంది చిన్నకోడలు.

ఎక్కడున్నా నా ఇంట్లో నేనున్నట్లు ఉండదుకదా! ఇక్కడుంటే శంకరంతోనే వున్నంట్టుంది.


000

సుందరానికి కబురెళ్లి వారం దాటింది. జాడా జవాబు లేదు. శంకరం ఈడువాడే. ఆరోగ్యంగా, ధిలాసాగా తిరుగుతున్నాడు. 'నా డిటాచ్‌మెంట్ థియరీయే నా ఆరోగ్య రహస్యం' అంటుంటారు. ఊళ్లో ఉన్నాడో లేదో! ఫోన్ చేస్తే పనివాళ్లు తీసి ఎవరూ లేరన్నారు. తర్కించలేదు. ఈ వారంలో నిర్ణయం తీసుకోవాలి. చూద్దాం! శంకరంతో కల్సి ఇల్లు చూద్దం, మొదటిసారి తాజ్ భోజనం, కబుర్లు, గృహ ప్రవేశం, సోమయ్య, సుందరంల సంతోషం అంతా నిన్నమొన్న జరిగినట్లుంది. వెన్నెల మెరుస్తోంది. అన్నం తిన్నాననిపించి, అరుగుమీద కూర్చున్నాను. పోచమ్మ తల్లి చిరునవ్వుతో పలకరించింది.

పోచితల్లీ, ఇన్నాళ్ల మన స్నేహానికి ఇదేనా ముగింపు? ఎన్ని శక్తిపీఠాలు వెలిసినా, నీవెంత ఆదిపరాశక్తివయినా నా ప్రతి అవతారంలోనూ కష్టాలు, ఆత్మాభిమానాలు నీకు కొత్తకాదుగా...'

'ఏం సీతమ్మా, భోజనమైందా? తీరుబాటుగా అమ్మతో ముచ్చట్లు పెట్టావు?' సుందరం గొంతు.

అవును, సుందరం వచ్చాడు. అమ్మతో కబుర్లలో పడి



సందుచివర సుందరం కారు ఆగి అలికిడి గమనించనేలేదు.

'రా, అన్నయ్యా, కూర్చో, ఊళ్లోలేవా? మీ పనివాడు ఇంట్లో ఎవరూ లేరన్నాడు, కబురంబిందా?' మంచి నీళ్లు తేవడానికి లేస్తున్న నన్ను ఆపుతూ

'ఇప్పుడేం వద్దుగానీ! ఈ మిఠాయితిను'

సంగతి తెలిసే సుందరం కూడా పట్టనట్లేవున్నారు. పైగా మిఠాయి తెచ్చారు. అయినా నా ఇంటి విషయాలకి అతనేంచేస్తాడు! అయిష్టంగానే మిఠాయి డబ్బా అందుకుని పక్కన పెట్టాను.

'ఏంటి విశేషాలు' అడిగాను.

'నువ్వుక్షమిస్తానంటే చెబుతాను'

'అలవాటు లేని అంతంత పెద్ద మాటలెందుకు. విషయం చెప్పు'

'క్షమాపణ ఊరికే కాదు, నీ సంగతి నీకు చెప్పడానికి ఆలస్యం చేసినందుకు, నిజానికి నా తప్పుకాదు. ఆజ్ఞాపించినట్లే చేశాను. కానీ ఆజ్ఞాపాలనకు సమయనియమం పెట్టుకుని వుండాల్సింది...'

'ఏంటి తెలుగు మహాసభలకి ఎక్కడికైనా వెళ్లివస్తున్నారా?' అతని భాషకి ఆనందాశ్చర్యాలు కలిగాయి.

కాదులే, ఇది చూడు. తర్వాత చెబుతాను.

నవ్వుతూ నా చేతిలో ఓ కవరు పెట్టాడు. అప్పటిదాకా పౌర్ణమి వెలుగులోనే వున్నాను.

సుందరం లేచి వరండాలో స్విచ్ వేశాడు. వెలుగు ప్రకాశించింది. చేతిలోని కాగితంలోని అక్షరాలు కాసేపు స్పష్టంగా కనబడి అంతలోనే మసక బారాయి. ఎడం చేత్తో కొంగుతో కళ్లద్దు కుంటుంటే, కుడిచేతిలోని కాగితం అందుకుని కవర్లో పెట్టేశాడు సుందరం.

విషయం వివరించాడు.

నా సొంత అన్నయినా ఇంతలా చేస్తాడనుకోను. మొదట్నించీ నవ్వుమాతోనే వున్నావు' నా గొంతు వణికింది.

అంటే ఇపుడునేను పరాయి అన్నానన్నట్లా

నవ్వొచ్చింది నాకు.

'ఊ అలాగే నవ్వుతూ వుండాలి మా సీతమ్మ. సెల్ ఇంటో మర్చి పోయి మీ వదినా, నేను ఊరికెళ్లాం. నీతో చెప్పి వెళ్దామనుకున్నాం కాని, రెండ్రోజులేకదాని వెళ్లాం. మా అత్తగారు పోవడంతో అన్ని చూసుకుని రావడంతో ఇన్ని రోజులు పట్టింది. రాగానే నీ ఉత్తరం చూశాను. పనివాడు చెప్పాడు నువ్వు ఫోన్ చేశావని. సెల్‌లో ఓ పది మిస్డ్ కాల్స్ చెప్పాయి నీ పరిస్థితి. సర్లే, అన్నీ మనమంచికే!'

ఆశ్చర్యపోకు, నీకెప్పుడోచెబుతానన్నాను. శంకరం వాదించాడు. ఉండనీ నీ దగ్గర, నీకంటే మాకెవరున్నారన్నాడు. కాని కొన్ని మాటలు వినకూడదనిపించింది నీ కష్టం తెలిసాకా. అందుకే క్షమాపణ అడిగాను' అన్నాడు మళ్లీ.

'అయితే, నువ్వుకూడా టివి సీరియళ్లు రాయగలవన్నమాట!'

'కాదులే సీతమ్మ తల్లీ. సోమయ్య మామయ్య పెద్ద కర్మకు పోయినపుడు శంకరం విల్లు సంగతి చెప్పాడు. కోపం చేశాను. నాకు ఒక్కొకొడుకైనా ఇప్పటిదాకా చిల్లిగవ్వ ఆస్తి వాడి పేరుమీద రాయలేదు. ఆస్తులనేవి పెద్దవాళ్ల తదనంతరమే పిల్లలకు చెందాలి. ప్రేమలు వేరు, ప్రేమపేరుతో ఆస్తులిచ్చేస్తే మానవ స్వభావాలు ఏ క్షణంలో ఎలా మార్తాయో తెలీదు. ఎన్నో చూస్తున్నాం, వింటున్నాం. ఏకాలానికైనా గాని ఇదే సూత్రం. నీ కొడుకులు అలా చేస్తారని కాదు, సీత తెలివైందే గాని లౌక్యురాలు కాదు. ధైర్యవంతురాలు, తన వ్యక్తిత్వం తనకుంది. అయినా నా మాటవిని ఇల్లు ఆమె పేర పెట్టు. ఆమె తదనంతరం నీ ఇష్టం వచ్చిన వాళ్లకియ్యి, సోమయ్యమామయ్య 'శాంతి మంత్రం' మర్చిపోకు అని చెప్పాను. ఆలోచించుకున్నాడు. ఊర్నించి రాగానే కొత్తవిల్లురాసి, రిజిష్టర్ చేశాడు. ఎందుకోమరి నా దగ్గరే వుంచమన్నాడు. అతను రాసింది చదివావుకదా! నీ మీద ఏ విధమైన ఒత్తిడి వుండకుండా వుండడానికే అలా చేశాడని పించింది.

నీ కన్నా నేను ముందు పోతే నీకిచ్చేకే పొమ్మన్నాడు.

అవేం మాటలన్నయ్యా?

ఇంతలో ఏ ముందిలే సీతమ్మ. అయినా వీళ్లిలా ఉన్నారని నీతో ఒక్కమాట చెప్పి వుండాల్సింది. పోనీలే. రేపు వద్దామను కున్నాను. కానీ ఇలాంటి విషయాలు వాయిదా వేయకూడదు. రేపు వాళ్లిద్దర్నీ పిల్చి అందరి ముందు సెటిల్ చేస్తాను. మీ వదిన కూడా వస్తుంది. అప్పటిదాకా ఈ కవరు నా దగ్గరుండనీ. బ్యాంక్ ఈవినింగ్ బ్రాంచ్ గనక లాకర్లోంచి ఈ కవరుతే గలిగాను. ఇపుడు కాకపోతే ఇంకెంత బాధ పడుతూ వుండే దానివో! నవ్వాడు చిన్నగా.

సెల్ మోగింది. సుందరం మాట్లాడుతున్నాడు. స్వీట్ బాక్స్ అందుకుని పోచమ్మ ముందుపెట్టి, ఒకటి తీసి కటకటాల లోపల ఉంచాను. సుందరానికి కొకటి ఇచ్చి, నేను నోట్లో వేసుకున్నాను.

చాలా సేపు శంకరం గురించి మాట్లాడుకున్నాం. శంకరంతో ఇల్లు కొనిపించి నప్పటికంటే ఇప్పుడు నాకెంతో సంతోషంగా, తృప్తిగా వుందన్నాడు. తనకి తెలిసిన ఇలాంటి సంఘటనల గురించి చెప్పాడు. నేను అదృష్టవంతురాలి నన్నాడు.

'ఈ ఇల్లు నా స్వార్జితం. దీనిపై సర్వహక్కులు నావి. నా తదనంతరం నా భార్య సీతామహాలక్ష్మివి. ఆమె జీవితాంతం సౌఖ్యంగా ఈ ఇంట్లో ఉండాలని, ఆమె తదనంతరం కూడా ఇల్లు అమ్మకానికి వీల్లేదని, కుమారులకు ఆస్తిగా హక్కు ఇవ్వడం లేదని, పదిమందికీ ప్రయోజనకరంగా వుండేలా ఇంట్లో దీపంపెట్టి ప్రశాంతంగా వుండే ధ్యానయోగ మందిరంగా మార్చే బాధ్యత కోర్టువారికి అప్పగిస్తున్నాననీ...దస్తావేజులు రాయించాడు శంకరం వీలునామాని.

ఇలా కాకపోతే ఏం చేసేదానివి సీతమ్మ కాముని అడిగాడు సుందరం.

దీపా అగర్వాల్‌కి చెప్పాను. మేం అందరం కలసి స్థాపించిన 'బెహనోంకా బగీచా' చూసుకుంటూ బస్తీలోనే వుండి పోతానన్నదే నా నిర్ణయం అని. మీరంతా నా చుట్టూ వున్నారు. నాకేం కొదువ! మధ్య మధ్య వెళ్లి పిల్లల్ని చూసొస్తాను. అన్నాను. బగీచామహిళలంతా ఈ మాటవిని ఎంతో సంబర పడ్డారు. పార్వతమ్మ నాకు చేదోడు వాదోడుగా వుంటానంది. ఆరతీ దీదీ అయితే అందరికీ మిఠాయిలు పంచింది. రేపొద్దున్న ఈ సంగతి నా పిల్లలకి చెప్పాలనుకుంటున్నాను అన్నాను.

ఏదో అనిర్వచనీయమైన తృప్తితో చూసిన గర్వం ధ్వనించిందేమో నా మాటల్లో అనిపించింది.

మెచ్చుకోలుగా చూశాడు. శంకరం కనిపిస్తున్నాడు నీలో అంటూ లేచి నిలబడ్డాడు సుందరం

కనురెప్పలు మూసి తెరిచాను. ఆనంద భాష్పాలు అనునయించాయి బుగ్గల్ని నిమురుతూ.